ఈదురుగాలులకు నేలవాలిన నువ్వు పంట



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామ పరిధిలో గల దమ్మన్నపేట శివారులో సోమవారం అర్ధరాత్రి వీచిన బలమైన ఈదురుగాలులకు పలువురు రైతులకు చెందిన నువ్వు పంట నేల వాలింది. ప్రస్తుతం పూత దశ దాటి కాత దశలో ఉన్న పంట ఈదురుగాలులకు నేల వాలడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దిగుబడిపై తీవ్ర ప్రభావం ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నిజామాబాద్-కామారెడ్డి

బుధవారం | ఏప్రిల్ 02, 2025 | www.navatelangana.com

గ్రూప్-1లో లచ్చపేట వాసికి 67వ ర్యాంకు

- అభినందించిన పలువురు



నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు వన్ ఫలితాలలో కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని చిన్న లచ్చపేట గ్రామానికి చెందిన భూష ఉదయ్ కిరణ్ కుమార్ 67వ ర్యాంకు సాధించారు. రచ్చపేట గ్రామానికి చెందిన భూస ఉదయ్ కిరణ్ కుమార్ తండ్రి మురళి విద్యుత్ శాఖలో లైన్మెన్‌గా, తల్లి లలిత ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఉదయ్ కిరణ్ గ్రూప్ వన్‌లో 67వ ర్యాంకు సాధించి ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. తాజాగా ప్రకటించిన జాబితాలో గ్రూప్ వన్ పోస్టు 67వ ర్యాంకు సాధించి డీఎస్పీ పోస్టుకు అర్హత సాధించడంతో అతడిని గ్రామస్తులతో పాటు మండల జిల్లా వాసులు అభినందించారు.

ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

- భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కందూరి చంద్రశేఖర్



సీపీఐ(ఎం) కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు.. జుక్కల్‌లో ఎస్ఎఫ్ఐ అజయ్ అరెస్టు

నవతెలంగాణ-కామారెడ్డి/జుక్కల్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ (ఎం) కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో హెచ్‌సీయూ గేటు ముందు మంగళవారం నిర్వహించనున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో కామారెడ్డిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌ను, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ కుమార్‌ను జుక్కల్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అజయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) నాయకత్వా న్ని, ఎస్ఎఫ్ఐ నాయకులను రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించా లని కోరారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడ మెట్లా న్యాయబద్ధమైందని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వం ఇప్పటికైనా విరమిం చుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయా లను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవ హరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాల యానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవ ద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి సోమవారం పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని, ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామన్నారు. 400ల ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించుకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) నాయకత్వాన్ని, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

సన్నబియ్యం పంపిణీ షురూ

- జిల్లాలో రేషన్‌షాపులకు నెలకు 8248 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



రేషన్‌షాపులో సన్న బియ్యంను తీసుకుంటున్న లబ్దిదారులు.. ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిరుపేద కుటుంబాలకు కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిన మేరకు జిల్లా వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టినట్టు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాలో ఆహార భద్రత, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మందికి ప్రతీనెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. జిల్లాలో 3,80,222 కుటుంబాలు ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటి పరిధిలోని 12,50,996 మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున 7505.856 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అంత్యోదయ కార్డులు 20,916 ఉండగా, వాటి పరిధిలోని 57,997 మందికి 732.060 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. అన్నపూర్ణ కారులు 1016 ఉండగా, 1039 మందికి 10.160 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతీనెల పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గల 759 ప్రజా పంపిణీ కేంద్రాల ద్వారా కార్డుదారులందరికీ నిర్దేశిత కోటా మేరకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.

అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభం..

కాగా, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. నిజామాబాద్ నగరంలోని దుబ్బ, కోటగల్లి, అహ్మద్‌పురా కాలనీలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్‌లు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. కార్యక్రమాలలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సహాయ అధికారి రవి రాథోడ్, స్థానిక అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ రగడ



నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదని బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమంలో ఫ్లెక్సీపైన స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఫోటో పెట్టలేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగభూషణం, శరత్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం సహకారం ద్వారా ప్రజలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో లేకపోవడంతో బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకానికి సంబంధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్లెక్సీ ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు.

హెచ్‌సీయూ భూముల వేలం ఆపాలి

- యూనివర్సిటీ పూర్వ విద్యార్థులైన బట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు రాజీనామా చేయాలి
- అక్కడున్న వన్యప్రాణులను సంరక్షించాలి
- ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం.. నినాదాలు చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కారులో 4 ఎకరాల హెచ్సీయూ భూములను వేలం వేయడం ఆపాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక హమాలవాడి చౌరస్తాలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయడం ఆపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భూములను వేలం వెయ్యొద్దని పోరాటాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని పోలీసులతో దాడులు జరిపి అక్రమంగా అరెస్టు చేయడాన్నీ తీవ్రంగా ఖండించడం జరుగుతుంది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని అన్నారు. అదేవిధంగా వన్యప్రానులను కాపాడాల్సిన ప్రభుత్వమే బుల్డోజర్లతో జంతువులను హింసించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులైన డిప్యూటీ చీఫ్ మినిస్టర్ బట్టి విక్రమార్క, మరియు ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు భూముల వేలంపై సీఎం రేవంత్ ని ప్రశ్నించకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్లను వెనక్కి పంపి 400 ఎకరాలను తిరిగి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి అందించాలి లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దినేష్ నగర అధ్యక్షులు ఆజాద్ నాయకులు రాజు,కిరణ్, రాహుల్, అభి , మనీష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్‌డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి

ఎన్‌డీసీసీబీ అచీవ్‌మెంట్ సెలబ్రేషన్స్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్‌డీసీసీబీ లో ఆర్థిక సంవత్సరానికి గాను డిపాజిట్‌లు 781.82 కోట్లు, స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక రుణములు 1355.56 కోట్లుగా ఎన్‌పిఏ 7.82 శాతంగా నమోదు అయింది. దీంతో మంగళవారం అచీవ్మెంట్ సెలబ్రేషన్స్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్యాంకు అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి ఈ సందర్భముగా ఉద్యోగుల అందరి సమక్షం లో కేకు కోసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ గడిచిన ఆర్థిక సంవత్సరం ప్రగతి వివరించారు. ఈ ఘనత బ్యాంకులో ఉన్న అన్ని స్థాయిలో గల ఉద్యోగులకు దక్కుతుందన్నారు. మనం ఇటువంటి కార్యదక్షత మున్ముందు కూడా కొనసాగించాలని తద్వారా రాష్ట్ర స్థాయిలో అన్ని రంగాలలో మంచి స్థానంలో (నిజామాబాద్ డిసిసిబి రైసింగ్) ఉంటామని దీమా వ్యక్తం చేశారు. ఇక నుండి ప్రతి ఏటా ఏప్రిల్ 1 తారీకు సంబరాల దినోత్సవంగా నిర్వహించుకోవాలని, అందుకు ప్రతి ఉద్యోగి ఇది వరకు లాగే క్షేత్ర స్థాయిలో ఇదే పోరాట పటిమ చూపాలని మార్గ నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో ఎన్ని ఇబ్బందులు ఎదురు అయినా వెనుకడుగు వేయకుండా రికవరీ చేశారని, ముఖ్యంగా ఎన్‌పిఏ ఖాతాలను పూర్తి లీగల్ ప్రాసెస్ ద్వారా రికవరీ సాధించడం అభినందనీయం అని కొనియాడారు. ఈ ప్రగతి ప్రయాణములో తీసుకున్న అన్ని నిర్ణయాలలో సహకరించిన పాలకవర్గానికి ఈ సందర్భముగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉపాధ్యక్షులు నల్ల చంద్రశేఖర్ రెడ్డి గారు, రాష్ట్ర మార్క్ ఫెడ్ అధ్యక్షులు మార గంగారెడ్డి, పాలక వర్గ సభ్యులు, ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగభూషణం వందే, ఉన్నతాధికారులు, 63 శాఖల శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదవారి కోసమే సన్న బియ్యం పంపిణీ

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి



సన్న బియ్యంను ప్రారంభిస్తున్న పోచారం

నవతెలంగాణ-బాన్సువాడ(కామారెడ్డి)

పేదవారు సన్నబియ్యంతో కడుపు నిండా భోజనం చేయడానికి ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ నిర్ణయం తీసుకొని చౌక ధరల దుకాణాల నుంచి పంపిణీకి జిల్లాలో ప్రారంభించినట్టు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలోని 27వ నెంబర్, కొల్లూర్‌లోని 10వ నెంబర్ చౌకధరల (రేషన్‌షాప్) దుకాణాలలో మంగళవారం నుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిరుపేద వర్గాల ప్రజలు సన్న బియ్యంతో భోజనం చేయాలనే ప్రభుత్వ సంకల్పంతో ప్రారంభించినట్టు తెలిపారు. జిల్లాలో 2,53,303 మందికి సన్న బియ్యం పంపిణీతో లబ్ది చేకూరనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు కోటగిరి నాగమణి మాట్లాడుతూ.. పేదవారి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నదని, కడుపునిండా తెల్ల సన్న బియ్యం పంపిణీ చేయడం అదృష్టమని, పేద వారి కోసం ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు అమలు చేసి తమ బతుకులు సల్లంగ సూడాలని కోరారు. బాన్సువాడకు చెందిన ముగ్రగల్ల పద్మ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం తమ పేద వారి అదృష్టమని, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు పరచి పేదవారి కష్టాలు తీర్చాలని అన్నారు.

భూ క్రమబద్ధీకరణలో

జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన పట్టణం



నవతెలంగాణ-ఆర్మూర్

భూ క్రమబద్ధీకరణలో పట్టణం జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిందని మున్సిపల్ కమిషనర్ రాజు మంగళవారం తెలిపారు. భూమి క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్-2020 కింద మున్సిపాలిటీలో 4125 మంది దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం 25 శాతం రాయితీ ప్రకటించిన తర్వాత సబ్ రిజిస్టర్ ఆఫీస్ ద్వారా మరో 110కి అప్లికేషన్స్ వచ్చినట్టు తెలిపారు. మొత్తంగా 4135 మంది నిన్నటి వరకు దరఖాస్తు చేసి ఉన్నారు. వీరిలో 3118 మందికి ఫీజు ఇంటిమేషన్ లెటర్లు పంపించనున్నట్టు తెలిపారు. మున్సిపల్ కార్యాల యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీల సహకారంతో ప్రతి ఒక్క దరఖాస్తుదారునికి కాల్ చేసి ప్రభుత్వం ప్రకటించిన రాయితీ గురించి వివరించి భూమి క్రమబద్ధీకరణ చేసుకోవడం వల్ల జరిగే ప్రయోజనాలను వివరించడం వల్ల నిన్నటి మార్చి 31వరకు 699 మంది దరఖాస్తుదారులు ముందుకు వచ్చి ఫీజు చెల్లించినట్టు తెలిపారు. అంటే సుమారు 22.5 శాతం మంది మన పట్టణంలో ఫీజు చెల్లించారు. ఈ విషయంలో జిల్లాలోనే పట్టణం మొదటి స్థానంలో నిలవనున్నట్టు తెలిపారు. ఇందులో 443 మందికి ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చినట్టు తెలిపారు. నిన్నటి వరకు ఫీజు రూపంలో మున్సిపాలిటీకి 3 కోట్ల 99 లక్షల ఆదాయం వచ్చినట్టు తెలిపారు.

తాగు నీటి కోసం ఖాళీ బిందేలతో నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు పలువురు మహిళలు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఇందల్‌వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ ముందు ఖాళీ బిందెలతో మంగళవారం జాతీయ రహదారి 44పై సర్వీస్ రోడ్డు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మంచినీటి కొరత ఉందని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని వాపోయారు. 15 రోజుల నుండి మంచినీరు కొరత తీవ్రంగా ఉందని, ఎవరికి చెప్పుకోవాలో తెలియక రోడ్డెక్కి నిరసన చేస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని, ఎక్కడ పడితే అక్కడ పైపులైన్లు సరిగా లేక నివాస గృహాలకు నీరు రావడం లేదన్నారు. అధికారులు స్పందించి వెంటనే తాగు నీరు అందజేసే విధంగా చూడాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో పత్నూరి రుక్మవ్వ, సోఫియా బేగం ముద్దంకి శోభ, వేముల స్వరూప, పిల్లి సులోచన, పిల్లి గంగామణితో పాటు తదితరులు ఉన్నారు.

బాలుడు కిడ్నాప్ అంటూ.. ఆందోళన

- ఆడుకునేందుకు జీజీహెచ్ నుంచి బయటికి వెళ్లిన బాలుడు



బాలుడిని తల్లికి అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రి నుంచి బాలుడు కిడ్నాప్ అయ్యాడని ఓ మహిళ మంగళవారం ఉదయం కొద్దిసేపు హల్ చల్ చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి.. నగరంలోని గౌతంనగర్‌కు చెందిన కేశరెడ్డి లత తన రెండున్నరేళ్ల కుమారుడిని తీసుకుని జీజీహెచ్‌కు వచ్చింది. కారిడార్‌లో బాబును కిందదించి ఆమె పక్కకు వెళ్లగానే బాబు కనిపించలేదు. దీంతో కంగారుపడిన లత ఆస్పత్రి అంతా వెతికింది. తన బాబు కిడ్నాప్‌కు గురయ్యాడని ఆందోళన చెందింది. ఇప్పటికే విడాకులైన లత తన బాబును భర్తే కిడ్నాప్ చేసి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తూ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బస్టాండ్ ఏరియాలో డ్యూటీలో ఉన్న అరుణ బాబు ఆచూకీని కనిపెట్టి తల్లికి అప్పగించింది. బాబు ఆడుకుంటూ జీజీహెచ్ నుంచి బయటికి వచ్చాడని, కిడ్నాప్ కాలేదని వన్ టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి స్పష్టం చేశారు. చిన్నపిల్లలను తీసుకుని బయటికి వచ్చే తల్లిదండ్రులు వారిని వదిలి పక్కకు వెళ్లొద్దని ఆయన సూచించారు.

పీవీ విగ్రహానికి కూతురు నివాళి



నవతెలంగాణ-మోపాల్

మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు కూతురు, ఎమ్మెల్సీ అయిన పీవీ సురభి వాణి తన తండ్రి విగ్రహానికి నివాళి అర్పించారు. బాసర సరస్వతీ అమ్మ వారి దర్శనానికి వెళ్లివస్తు మార్గమధ్యలో మంగళవారం రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్సీని శాలువతో సత్కరించారు. తదనంతరం బోర్గం (పి) చౌరస్తాలో గల పీవీ నరసింహారావు విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ నూడా చైర్మన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవ్ రెడ్డి, బ్రాహ్మణ సంగం సభ్యులు కంజర్కర్ భూపతిరావ్ ,లక్ష్మి నారాయణ భరద్వాజ్ (జాగృతి రాష్ట్ర కార్యదర్శి) మదన్ దీక్షితులు రమేష్ కులకర్ణి అశోక్ కులకర్ణి జయంత్ రావు విశ్వనాథ్ పుష్కాకర్ రావు మిలింద్ బీ ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సంతోషి మాత ఆలయ ప్రతిష్టాపనకు జిల్లా జడ్జికి ఆహ్వానం



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని హమాల్‌వాడీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయం ఏప్రిల్ 2వ తేదీ బుధవారం జరిగే పున్ణ ప్రతిష్టాపన మహోత్సవానికి జిల్లా జడ్జి సునీత కుంచాలను ఆహ్వానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్‌తో కలిసి శ్రీ సంతోషిమాత సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు పార్శి కాశీనాథ్ గుప్తా జిల్లా జడ్జి కార్యాలయంలో మంగళవారం కార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పటేవార్ శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓం ప్రకాష్‌కు ప్రతిభారత్న ఉగాది ప్రతిభ పురస్కారం



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

దిల్‌సుఖ్‌నగర్‌లో విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన పద్య కోకిల అష్ట వదాని ఓం ప్రకాష్ పద్య ప్రతిభా రత్న ఉగాది ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. అష్టావధాని డాక్టర్ బోచ్కర్ ఓంప్రకాష్, సినిమా నటీ నటులు సంధ్యా జనక్, బాలాజీ చేతుల మీదుగా పద్య ప్రతిభారత్న విశిష్ట అవధాన సాహితీ పురస్కారం అందుకొన్నారు. కార్యక్రమంలో సంఘ సాంస్కృతిక కార్యదర్శి అయిన శ్రీపుత్ర స్వామి, ప్రసాదం స్వాతి, గణపురం రాజేందర్, సంఘ బాధ్యులు అధిక సంఖ్యలో కవులు, కళాకారులు పాల్గొన్నారు.

మత్తడి మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి



ఎమ్మెల్యేను కలిసి సన్మానిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని గౌరారం గ్రామంలోని వాగులోని శివాలయం దగ్గర (మత్తడి కాలువ) చెడిపోయిందని దాని మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తడి, కాలువ నుండి లింగాపూర్ గుర్జుగుట్ట ఏరియా వరకు ఉందని దిని ద్వారా సుమారు 200 ఎకరాల ఆయకట్ట కలిగి ఉన్నట్టు తెలిపారు. మత్తడి, కాలువ మరమ్మత్తుల నిర్మాణం కోసం నిదులు మంజూరు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో యెషాల దాసు, మామిళ్ళ క్రిష్ణయ్య, గూండ్ల ప్రసాద్, సూర సాయరెడ్డి వెల్పుల హరిష్, పెద్ద ఆశన్న, గుడాల సాయికుమార్, కోమన్ పల్లి ప్రశాంత్, కల్వరాల గంగారాజం, మొగుళ్ళ కావ్య, తులసమ్మ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం చేయండి

నవతెలంగాణ-ముప్కాల్

జై బాపూజీ, జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 2 బుధవారం మండలంలోని వెంచిర్యాల గ్రామంలో ప్రారంభమై 4న ముప్కాల్ మండల కేంద్రం వరకు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పాదయాత్ర జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి, జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు గడ్డం చిన్నారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పాదయాత్ర అనంతరం మండల కేంద్రంలో సర్వసభ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కావున ఇట్టి పాదయాత్ర కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు, యువజన సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

- ఆర్మూర్ రూరల్ సీఐ కె.శ్రీధర్ రెడ్డి



అంబలి పంపిణీ ప్రారంభిస్తున్న ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమని ఆర్మూర్ రూరల్ సీఐ కె.శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కిసాన్ నగర్ లయన్స్ క్లబ్ భవనంలో ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం, అంబలి పంపిణీ కార్యక్రమాలను సీఐ ప్రశంసించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకులింగం, బాల్కొండ అధ్యక్షుడు దినేష్ పటేల్, జ్ఞాన సాగర్ రెడ్డి, సభ్యులు జీవన్, వంశి రెడ్డి, డాక్టర్ ప్రవల్లిక, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ




సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న శివన్నోళ్ల శివకుమార్

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.25లక్షల నిధులు రావడంతో గ్రామంలో అవసరమున్న చోట సీసీరోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే ఎస్సి సబ్‌ప్లాన్ ద్వారా వచ్చిన రూ.8లక్షలతో ఎస్సి కాలనీలో అవసరమున్న చోట సీసీరోడ్లు పోయడం జరుగుతుందని తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపెల్లి కృష్టారావుకు, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డికి కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం జీవన్, బద్దం లింగారెడ్డి, పన్నాల నర్సారెడ్డి, దండేవోయిన సాయికుమార్, ఓర్సు రాములు, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా సందు ప్రవీణ్



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వినియోగదారుల రాష్ట్ర కమిటీ ఏర్పాటులో సీసీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా నిజామాబాద్ నుంచి సందు ప్రవీణ్ నియామకం అయ్యారు. వినియోగదారుల సమస్యల పట్ల రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసి అందులో రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు డాక్టర్ అనంత్ శర్మ, నేషనల్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్యా, కైలాష్, విఖ్యాత్ సేనాయి, సాంబరాజు చక్రపాణి, మొగిలిచర్ల సుదర్శన్, పెండుట అనిల్ కుమార్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు

- ఎంపీడీవో, మున్సిపల్ ప్రజాపాలన సేవా కేంద్రాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలు
- ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తుకు గడువు పొడగింపు
- సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ముప్కాల్/కమ్మర్‌పల్లి

నిరుద్యోగ యువతీయువకులు స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజాపాలన సేవా కేంద్రాలలో నేరుగా ఆఫ్‌లైన్‌లో సైతం దరఖాస్తులు అందించవచ్చని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు గడువును సైతం ఈ నెల 14వ తేదీ వరకు పొడగించినట్టు మంగళవారం తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈబీసీ వర్గాల నిరుద్యోగ యువత ఈ పథకం కింద దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను అన్ని ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచామన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను కుల, ఆదాయ ధృవీకరణ, ఆధార్, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్‌ఫొటో, ఫోన్ నెంబర్‌ను జత చేసి ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందించాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉండగా, ప్రస్తుతం ఆఫ్ లైన్ విధానంలోనూ నేరుగా దరఖాస్తులు అందించేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు.

అన్ని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, సరైన విధంగా దరఖాస్తులు చేసుకునేలా సిబ్బంది సహకారం అందిస్తారన్నారు. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్ణీత గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తులు అందించాల్సిన అవసరం లేదని తెలిపారు.



దరఖాస్తు గడువు పెంపు

ముప్కాల్ : రాజీవ్ యువ వికాసం గడువును రాష్ట్ర ప్రభుత్వం ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ నెల 14 వరకు పొడగించినట్టు మండల అభివృద్ధి అధికారి నరేష్ ఆనంద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం గడువు ఈ నెల 5న ముగియనుండగా పలువురు విజ్ఞప్తి మేరకు తేదీని పొడగించినట్టు తెలిపారు. సొంత వ్యాపారం పెట్టాలనుకునే వారికి సబ్సిడీతో రుణాలు అందజేయనున్నట్టు తెలిపారు. కావున లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తు చేసుకోవాలి

కమ్మర్‌పల్లి : యువతి యువకులు స్వయం ఉపాధిలో భాగంగా రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ కార్పొరేషన్ కింది ఈ పథకానికి ఎంపికైన వారికి రుణాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. రూ.50వేల వరకు 100 శాతం సబ్సిడీ, రూ.లక్ష వరకు 90 శాతం సబ్సిడీ, రూ. 2లక్షల వరకు 80 శాతం సబ్సిడీ, రూ. రెండు లక్షల నుండి నాలుగు లక్షల వరకు 70 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. 21 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. గతంలో ఏప్రిల్ 5 చివరి తేదీ ఉండేదని, ప్రస్తుతం ఏప్రిల్ 14 వరకు మీకు దగ్గర లో ఉన్న మీ సేవ లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రేషన్ కార్డు లేని వారు కూడా ఇన్కమ్ సర్టిఫికెట్ తో కూడా అప్లై చేసుకోవచ్చని తెలిపారు.

బోధనోపకరణాలతో మెరుగైన విద్య

- బస్సాపూర్ పాఠశాల ఉపాధ్యాయుని వినూత్న ఆలోచన

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని బస్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బోయడ నర్సయ్య విద్యార్థులకు బోధనోపకరణాలతో మెరుగైన విద్యను అందిస్తున్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా ఏలా బోధించాలి అని "టీఎస్ టీఎల్ఎం" అనే వాట్సాప్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం టీఎస్ టీఎల్ఎం పేరుతో రాష్ట్రంలో 3 గ్రూప్‌లు కొనసాగుతున్నాయి. దీనికి నర్సయ్య గ్రూప్ అడ్మిన్‌గా కొనసాగుతున్నారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 3000లకుపైగా ఉపాధ్యాయులు సభ్యులున్నారు. ఈ గ్రూప్లలో నర్సయ్య ప్రతి రోజూ పాఠ్యాంశం కను గుణంగా టీఎల్ఎంలు తయారు చేసి వాటిని పోస్ట్ చేస్తారు. గ్రూప్‌లో ఉన్న ఉపాధ్యాయులు వాటిని చూసి తమ, తమ పాఠశాలలో తయారు చేసుకొని విద్యార్థులకు బోధిస్తారు. ఈ విధంగా గ్రూప్‌లో ఉన్న ఇతర ఉపాధ్యాయులు కూడా వారు తయారు చేసిన బోధనోపకరణాలు (టీఎల్ఎం) గ్రూప్‌లో షేర్ చేస్తారు.



ఉపాధ్యాయులు నర్సయ్యతో విద్యార్థులు

ఇలా ఒకరి ఆలోచనలు ఒకరికొకరు షేర్ చేసుకుంటారు. ఇలా ప్రతి వారం గ్రూప్‌లో వచ్చిన ఉత్తమ బోధనోపకరణం (బెస్ట్ టీఎల్ఎం) తయారు చేసిన గుర్తించి వారికి వారాంతంలో బెస్ట్ టీఎల్ఎం మేకర్ అవార్డు/సర్టిఫికెట్స్, మెమొంటోలు అందిస్తున్నాడు. ఇలా గడిచిన ఐదు నెలల



ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ టీఎస్ టీఎల్ఎం గ్రూప్‌లలో మన రాష్ట్రంలోని ఉపాధ్యాయలే కాకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి కూడ ఉన్నారు. ఇలా ప్రతి వారం ఉపాధ్యాయులు తమ ప్రతిభను ఇతర ఉపాధ్యాయులకు తెలిసేలా, వారిని ఉత్సహాపరుస్తు అవార్డు గ్రహీతల సర్టిఫికెట్స్, మెమొంటోలను సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, యూట్యూబ్ ఛానల్‌లో షేర్ చేసి పదిమందికి తెలిసేలా చేస్తున్నారు. బోయడ నర్సయ్యకు వచ్చిన వినూత్న ఆలోచనకు గ్రామ ప్రజలు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి, ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హెచ్‌సీయూ భూములు వేలం వేయొద్దు

- కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు కొండ గంగాధర్



మాట్లాడుతున్న గంగాధర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

హెచ్‌సీయూ భూముల వేలం వేయడాన్ని నిలిపివేయా లని, విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు కొండ గంగాధర్ అన్నారు. మంగళవారం కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూములను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని, భూముల వేలం అడ్డుకున్న విద్యార్థులను పోలీసులు పాషవీకంగా దౌర్జన్యం చేయడం అరెస్టు చేయడం కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, పేదలు, నీరుపేదలు నిలువ నిడకోసం గుడిసెలు వేసుకుంటే గుడిసెలు తగలబెట్టి వారిపై కేసులు పెట్టి నిర్బంధించారన్నారు. ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటే ప్రభుత్వ ఆస్తులకు ఎక్కడ రక్షణ ఉంటుందన్నారు. తక్షణమే హెచ్‌సీయూ భూములు వేలం ఆపాలని, అఖిలపక్షం అఖిలపక్షంతో చర్చలు జరపాలని విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుందన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో పలువురి జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్

నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష పడిందని ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ మంగళవారం తెలిపారు. ఎస్సై గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 31వ తేదీన న్యాల్‌కల్ రోడ్డు ప్రాంతంలో ఎస్సై గంగాధర్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. గాజుల్పేట్ కు చెందిన గజానాంద్ వ్యక్తి మద్యం సేవించి బండి నడుపుతు పట్టుపడగా బ్రీత్ అనలైజర్ ద్వారా చెక్ చేసి మద్యం సేవించినట్లు నిర్ధారించి, కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ రెండు రోజులు జైలు శిక్ష విధించారు. పట్టణ పరిధిలో ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే వారికీ కూడా ఇదే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కావున ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడుపవద్దు అని ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

డ్రంకెన్‌డ్రైవ్, న్యూసెన్స్ కేసులల్లో ఒక్కక్కరికి..

ఆర్మూర్ : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టణంలోని అశోక్ నగర్‌కు చెందిన కాపెల్లి దేవరాజుకు మూడు రోజుల సాధారణ జైలు శిక్ష, కమ్మర్‌పల్లికి చెందిన షేక్ మునీర్ అనే వ్యక్తి అత్యంత ధ్వని తో తన బైక్ నడుపుతూ న్యూసెన్స్ చేస్తున్నారని రెండు రోజుల సాధారణ జైలు శిక్ష సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ విధించినట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ గౌడ్ మంగళవారం తెలిపారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి

- అందుకే ఈసారి అదనంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయింపు
- కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో అధికారులు, నాయకులు

నవతెలంగాణ-రెంజల్

రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి డ్వాక్రా సంఘాలకు దాన్ని కొనుగోలు కేంద్రాలను అప్పగించనున్నట్లు తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ తెలిపారు. మంగళవారం రెంజల్ మండలం దండిగుట్ట గ్రామంలో డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాలలో భాగస్వాములు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం డ్వాక్రా మహిళా గ్రూపులకు ఆర్థికంగా బలోపేతం కావడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అప్పగించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్, నాయకులు

కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ రఫీ హైమద్, ఏపీఎం చిన్నయ్య, కాంగ్రెస్ నాయకులు ధనుంజయ్, జావీద్ ఉద్దీన్, జి.సాయిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, మండల సమైక్య అధ్యక్షురాలు లసిం గారి లక్ష్మి, కార్యదర్శి మాధవి గౌడ్, కోశాధికారి స్వరూప, మహిళా సంఘం అధ్యక్షురాలు సౌజన్య, వరలక్ష్మి, తాజా మాజీ సర్పంచ్ ముళ్లపూడి శ్రీదేవి, రైతులు నరసింహారెడ్డి, వెంకయ్య, సిసి, భాస్కర్, డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

కూనేపల్లి గ్రామంలో..

మండలంలోని కూనేపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లసిమిగారి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి రైతులకు అండగా నిలిచిందన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను దళారులకు విక్రయించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్, ఎంఎల్ రాజు, సాయిలు, లింగం, శ్రీనివాస్ గౌడ్, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుంజిలిలో శ్రీరాముని జలదివాసము



పూజలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని గుంజిలి గ్రామంలో శ్రీ రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా విగ్రహాలను జలదివాసము మంగళవారం చేపట్టారు. అనంతరం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గణపతి పూజ, స్వస్తిపుణ్య వాచనం, సర్వతోభద్ర మండప ఆరాధన, ఆదివాస హోమం, పంచసూక్త హవనం, జలాది వాసం, పంచామృత అభిషేకాలు, ఋత్విక్వర్ణం, సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సాయంకాల ప్రదోషపూజ, మహా హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ, అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గోపి రంజిత్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

హెచ్‌సియు భూముల వేలాన్ని ఆపివేయాలని, వెంటనే ఆ భూములను యూనివర్సిటీ యాజమాన్యానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద నిరసన తెలియజేయస్తూ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బి.శివ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకునే యూనివర్సిటీల పై కక్ష్య కట్టిందని, వాటి భూములను కాజేసి తన అనుయాయులకు అప్పగించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒక రియల్ ఎస్టేట్ వ్యక్తి ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఏ విధంగా ఉంటుందో తన చర్యల ద్వారా రేవంత్ రెడ్డి చూపిస్తున్నాడని అన్నారు.

గతంలో విద్యార్థులు,మేధావులు,విద్యావేత్తలు వ్యతిరేకించినా అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హై కోర్టు నిర్మాణం పేరిట 100 ఎకరాలు లాక్కునారని, ఇప్పుడు డెవలప్మెంట్ పేరుతో 400 ఎకరాల హెచ్ సి యు భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే వేలాన్ని నిలిపి వేసి హెచ్ సి యు కు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షులు సాయి కుమార్, ఉపాధ్యక్షులు తరుణ్ , సమీర్ అజయ్ , నాయకులు అశోక్, రాము, పృధ్వి, అనిల్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పలువురు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని పోచమ్మగల్లికి చెందిన చిక్యాల సన్ని (18) గత కొంత కాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం గుండెపోటుతో మరణించారు. వారిది పేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు ఇబ్బందిగా ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ ముప్కాల్ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్‌రెడ్డి రూ.5వేలు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందించారు. అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ బాధ్యత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సీనియర్ జర్నలిస్ట్ శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, చోటు, ముఖీద్, విద్యాసాగర్ అడ్వకేట్ జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ గౌడ్, ఇమ్రాన్ ఖాన్, కుందారపు శ్రీనివాస్, యూనుస్, తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
బుధవారం | ఏప్రిల్ 02, 2025 | www.navatelangana.com

మానవత్వం చూపిన కామారెడ్డి పట్టణ పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డి

మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి రోడ్డుపై గాయాలతో పడి ఉండగా అతడిని గమనించిన కామారెడ్డి బ్లూ కోల్ట్ సిబ్బంది నర్సింలు, వెంకటేష్ వెంటనే స్పందించి అతనికి ప్రాథమిక చికిత్స చేసి, తగిన సపర్యలు చేశారు. అనంతరం అతడిని ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లి చికిత్స చేయించినట్టు జిల్లా పోలీసు అధికారులతో పాటు పలువురు ప్రజలు అభినందించారు.


వ్యక్తిని ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు

ఏఎంసీ చైర్‌పర్సన్‌కు సన్మానం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్‌పర్సన్ రజిత వెంకటరామిరెడ్డిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. మండల కేంద్రంలో జరుగుతున్న నల్ల పోచమ్మ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మైనార్టీ మండలాధ్యక్షుడు ఇమామ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గులాం, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, కోఆర్డినేటర్ నరసింహారెడ్డి, నాగిరెడ్డిపేట్ గ్రామ అధ్యక్షుడు సాయగౌడ్, డైరెక్టర్ నగేష్, ఫారూఖ్ సాబ్ ఉన్నారు.


చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పేదలందరికీ సన్నబియ్యం

- పలుచోట్ల పంపిణీ చేసిన నాయకులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

పిట్లం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చౌకధరల దుకాణం ద్వారా విడుదలైన సన్న బియ్యాన్ని మండలంలోని తిమ్మానగర్ గ్రామంలోని రేషన్ షాప్‌లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. తిమ్మానగర్, మండల కేంద్రంతో పాటు మద్దెల్‌చెర్వు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్క పథకాన్ని ప్రారంభిస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి, హన్మాండ్లు, నడిపి గంగారం, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు ఏనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి, చిప్ప శివ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వినయ్ కుమార్, గుర్రపు పండరి, సాయికుమార్, సంగారెడ్డి, ఆయా గ్రామాల పెద్దలు, డీలర్లు పాల్గొన్నారు.

> తెలంగాణాలో పేదలందరికీ సన్న బియ్యం పంపిణీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అందులో భాగంగా ప్రభుత్వం సరఫరా చేసిన సన్నబియ్యాన్ని పలు గ్రామాల్లోని చౌకధరల దుకాణాల్లో మంగళవారం ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేరుస్తూ.. ఒక్కొక్కటిగా అమలు పరుస్తుందని తెలిపారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలోని కాటేపల్లి గ్రామంలోని రేషన్ షాపులో సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దకొడప్‌గల్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది వరకు రేషన్ షాప్‌ల ద్వారా దొడ్డు బియ్యం అందించే వారని, ఈ బియ్యాన్ని అమ్మేసి చాలా మంది సన్న బియ్యం కొనేవారని తెలిపారు. ఇది గమనించిన సీఎం రేవంత్‌రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి పేదల కడుపు నింపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ గంగాగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లప్ప పటేల్, శ్యామప్ప పటేల్, చిప్ప మోహన్, అహ్మద్, బస్వరాజ్ దేశాయ్, నాగరాజ్, ఇస్మాయిల్, రియాజ్, హాజీ, యూసఫ్, చౌటకూరి శంకర్, రాంచందర్, హన్మాండ్లు, రవి, అశోక్, బాల్ రాజ్, పాండునాయక్, బార్యానాయక్ పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ..

భిక్కనూర్ : మండలంలో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులలో ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం అందేవిధంగా దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో పంపిణీ చేసినట్టు వివరించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, మండలాధ్యక్షులు భీమ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్, పట్టణ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, నాయకులు లింబాద్రి, మైపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని సదాశివనగర్ మండల ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారని తెలిపారు. ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్నబియ్యం పథకాన్ని రద్దు చేయలేరని, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకమని వివరించారు. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించి రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వమని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవదళ్ అధ్యక్షుడు బొంబోతుల లింగాగౌడ్, కాంగ్రెస్ నాయకులు రాజు, శివలింగం, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండలంలోని ఆయా గ్రామాలలో పేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. అందులో భాగంగానే మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలందరికీ ఒక్కొక్కరికి ఆరు కిలోలు చొప్పున సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంతో పాటు పేదవాడి ఇంటికి సన్న బియ్యం అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్దిదారులందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ కమిటీ సభ్యులు అట్టెం శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పూల్ సింగ్, గోపాల్, మాజీ సర్పంచ్‌లు శంకరప్ప, కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేఘ్యానాయక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : చౌక ధరల దుకాణం ద్వారా మంగళవారం సన్నబియ్యాన్ని ఆర్ఐ రవి కిరణ్, కాంగ్రెస్ నాయకులు అందజేశారు. మండల కేంద్రంతో పాటు కన్నాపూర్ ఆయా గ్రామాల్లో లబ్దిదారులకు సన్నబియాన్ని గ్రామ అధికారులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా కేంద్రంలో చౌకధరల దుకాణం వద్ద పంపిణీ కార్యక్రమాన్ని కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్‌రావ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్లరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అశోక్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ కారంగుల శకుంతలరెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కన్నయ్య, బుజ్జి, సబ్బని శంకర్, కాకర్ల శేఖర్, కిరణ్, సత్యం, పిప్పిరి చందు, నర్సింగ్, బట్టు లక్ష్మి, శోభ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రేషన్ దుకాణల్లో రాష్ట్ర పిసిసి కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పిసిసి కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి తిరుమలగౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందని, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. పేదవాడి కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అనంతరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారామ మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి, శ్రీకాంత్, రామస్వామిగౌడ్, నల్ల శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి, సిద్ధారెడ్డి, పూలబోయిన రమేష్, మరి శేఖర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.


పిట్లం : బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం


దోమకొండలో..

తాడ్వాయి : అన్నమాట అమలు చేసేది కాంగ్రెస్ పార్టీ ఒకటేనని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జూకంటి వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారు సంజీవ్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంబీర్ శ్యాంరావు, సిడిసి మాజీ చైర్మన్ మద్ది మహేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గైని శివాజీ, అధికార ప్రతినిధి మహమ్మద్ షౌకత్ ఆలీ, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సిహెచ్ రాజీవ్, టి.మోహన్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరాస్ సాయిలు అన్నారు. మండల కేంద్రంలో గాంధీ చౌక్ ఆవరణంలో రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ లబ్దిదారులకు ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించినందుకు లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మద్నూర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, హనుమాన్ టెంపుల్ చైర్మన్ రామ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్లు, మండల యూత్ అధ్యక్షులు హనుమంత్ యాదవ్, కొండ గంగాధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎడపల్లి : తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అమలు చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న చౌక ధరల దుకాణం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికు పాలాభిషేకం చేసిన అనంతరం బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. పిడిఎస్ బియ్యం రాష్ట్రంలో పంపిణీ చేయడం వల్ల గతంలో రూ.10600 కోట్లు ప్రభుత్వానికి ఖర్చయ్యేదని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రేషన్ కార్డు దారికి దాదాపు 85 నుంచి 90శాతం జనాలకి సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల రూ.2వేల,800 కోట్లు అదనంగా ఖర్చవుతుందన్నారు. రోజుకు రూ.13400 కోట్లు ప్రభుత్వానికి ఖర్చయ్యేటువంటి పరిస్థితి ఏర్పడింది. ఎంత ఖర్చయినా పేద ప్రజల యొక్క ఆకలిని తీర్చే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో ఎల్లయ్య యాదవ్, శివరామ ప్రసాద్, యాసాడ రాజ్ కుమార్, మచికూరి గంగాధర్, మైదం ప్రతాపరెడ్డి, బండారి అబీర్, కంచర్ల శ్రీనివాస్ పురం శేఖర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మంగల్‌పాడ్‌లో..

మండలంలోని మంగల్‌డ్ గ్రామంలోని చౌకధర దుకాణ వద్ద రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేసిన అనంతరం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మంగల్ పహాడ్ తాజా మాజీ ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి చేపూర్ శ్రీనివాస్ గౌడ్, చౌక ధరల దుకాణం డీలర్ యుగంధర్, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.


భిక్కనూర్‌లో..

జుక్కల్ : మండలంలోని బంగారుపల్లి గ్రామంలో కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ పటేల్ చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ నాయకుడు సతీష్ పటేల్ మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వం రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తామని ప్రకటనలకే పరిమితమైతే కాంగ్రెస్ అధికారంలో వచ్చిన 15 నెలలోనే ఆచరణలో చేసి చూపిస్తోందన్నారు. ప్రస్తుతం దొడ్డు బియ్యం స్థానంలో ఏప్రిల్ నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నడంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై రూ.2858 కోట్లు అదనపు భారం పడుతుందని, ఎంత భారం అయినా ప్రజలకోసమే ఈ ప్రజా ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో అందించడం కాంగ్రెస్ వల్లే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ సతీష్ పటేల్, బంగారుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవిదాష్, మారుతీ పటేల్, రఘు పటేల్, మారుతిరెడ్డి, అర్జున్, గంగారాం, శభాష్, సురేష్, ప్రసాద్, జైపాల్‌రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్నూర్ : శ్రీమంతులే కాదు సన్న బియ్యం పేదలు కూడా తినాలని ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష అని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు హనుమంతు యాదవ్ అన్నారు. సన్నబియ్యం పంపిణీతో పేదలకు అసలైన పండుగని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆదేశాలతో మండలంలోని కొడ్చిరా గ్రామ కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. గతంలో బీఆర్ఎస్ పదేండ్ల ప్రభుత్వం పాలనలో రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తామని ప్రకటనలకే పరిమితమైతే కాంగ్రెస్ అధికారంలో వచ్చిన 15 నెలల్లోనే ఆచరణలో చేసి చూపిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

గాంధారి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పథకాన్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ దుకాణంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేష్, వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ముమ్మాయి సంజీవ్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు తూర్పు రాజులు, కామెల్లి బాలరాజ్, లైన్ రమేష్, సంఘని బాబా, మదర్, గాండ్ల లక్ష్మణ్, బొమ్మని బాలయ్య, సంఘని బాలయ్య, నీళ్ల రవి, హైమద్, బషీర్, శ్యామ్, వసుంధర, తదితరులు పాల్గొన్నారు.


పెద్దకొడప్‌గల్‌లో..


గాంధారి : సన్నబియ్యం పంపిణీ

మహిళా సంఘాలకు రైతులు సహకరించాలి

- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మొబిన్ ఖాన్
- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రెంజల్

తెలంగాణ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్టు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోబిన్ ఖాన్ స్పష్టం చేశారు. మంగళవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలను అప్పగించడం వల్ల రైతులు మహిళలకు సహకరించి కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా సహకరించాలన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలన్న తలంపుతో ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ పొందగలరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఏపీఎం చిన్నయ్య, ఎంఎల్.రాజు, జి.సాయిరెడ్డి, జావీద్ ఉద్దీన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సోక్కుల సాయిలు, మాజీ సర్పంచ్ రఘు, అక్తర్, మహిళా నాయకురాలు నిర్మల, సిసి రాజయ్య, శ్యామల, రైతులు పాల్గొన్నారు.

చిత్రపటాలకు పాలాభిషేకాలు..


లింగంపేట్‌లో..

నవతెలంగాణ-లింగంపేట్/నాగిరెడ్డిపేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్నా.. చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు నారగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మైనార్టీ సెల్ రఫీయొద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, లింగంపేట్ పట్టణ అధ్యక్షులు ప్రసాద్‌గౌడ్, మాజీ మండలాధ్యక్షులు ఎల్లమయ్య, మాజీ ఉపసర్పంచ్ కొడ రవి, ద్రుశెట్టి అశోక్, డైరెక్టర్ గోపాల్, పూల్ సింగ్, సుప్పాల రాజు, నగేష్, మాజీ సర్పంచ్ అఫ్రోజ్, కిరణ్, పర్మల్ల సాయిలు, జాక్సన్ రవి, ఇబ్రహీం, అట్టెం శ్రీనివాస్, పీర్‌సింగ్, రియాజ్, నవీద్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : మండలంలోని తాండూర్ గ్రామంలో గల చౌక ధరల దుకాణం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. సన్న బియ్యం పథకం ప్రారంభించడంతో ఈ క్షీరాభిషేకం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దీవిటి కిష్టయ్య, కోఆర్డినేటర్ నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, అహ్మద్, రాశాద్, లక్ష్మణ్, రఫీక్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.


నాగిరెడ్డిపేట్‌లో..

హనుమాన్ దీక్ష స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ దీక్షా సేవా సమితి ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయస్వామి దీక్ష స్వాముల, సామూహిక మహా మండల పూజ, హనుమాన్ మహాయజ్ఞం ఆర్య వైశ్య సంఘం తరపున నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక హనుమత్ పడిపూజ మహోత్సవం

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి గేటు వద్ద గల అంజనాద్రి క్షేత్రంలో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి హనుమత్ పడిపూజా మహోత్సవాన్ని నిర్వహించినట్టు ఆలయ నిర్వాహకుడు పట్లోళ్ల కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీశ్రీ బ్రహ్మశ్రీ రాజేశ్వర్ శర్మ మల్లూరు పీఠం వారి ఆధ్వర్యంలో ప్రత్యక్ష పర్యవేక్షణలో పడిపూజ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. హనుమాన్ దీక్ష స్వాములు, రామబంటులు అందరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
బుధవారం | ఏప్రిల్ 02, 2025 | www.navatelangana.com

సన్న బియ్యం పంపిణీ



నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాప్‌లలో సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిజామాబాద్ నగరంలోని 31వ డివిజన్‌లో ఎంఐఎం నాయకుడు, డివిజన్ మాజీ ఇంచార్జ్ కార్పొరేటర్ మునవర్ అలీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు శ్రీమంతులు తినే సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.

ఆర్మీ ఉద్యోగికి "పూర్వ విద్యార్థుల" ఘన స్వాగతం



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దేశ సరిహద్దుల్లో అమూల్యమైన సేవలు అందించిన శాంసన్ ఆర్మీలో విధులు నిర్వహించారు. 24 సంవత్సరాల తర్వాత ఉద్యోగ విరమణ చేసి అనంతరం నిజామాబాద్‌కు విచ్చేయడంతో 1995-96 చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు రైల్వే స్టేషన్‌లో ఘన స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కార్పొరేటర్ న్యాలం రాజు, బుస్సాపూర్ శంకర్, చెంద్రశేఖర్, కిషన్ చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

పేదల కంచెంలో సన్నబియ్యంతో బువ్వ

- పేదల అభ్యున్నతి, సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం
- రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం
- లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యేలు, నాయకులు

నవతెలంగాణ-విలేకరులబృందం

పేదల కంచెంలో సైతం సన్నబియ్యంతో అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్టు ఎమ్మెల్యేలు, అధికారులు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఉగాది నుంచి ప్రారంభించిన సన్నబియ్యం పథకం.. సోమవారం నుంచి షురూ అయింది. దీంతో రేషన్‌షాపుల వద్ద సందడి నెలకొంది.

కంఠేశ్వర్ : జిల్లా వ్యాప్తంగా సన్నబియ్యం సంబరాల వాతావరణం నెలకొంది. ఇవాళ ఉదయం 8 నుంచే రేషన్ షాపుల వద్ద లబ్దిదారులు బారులు తీరారు. రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నారు. జిల్లాల్లో సన్నబియ్యం పంపిణీ కొనసాగుతోంది. నిజామాబాద్, కోటగల్లి ప్రాంతంలో గల రేషన్ దుకాణంలో సన్న బియ్యం నుడా చైర్మన్ కేశవ వేణు, జిల్లా గ్రంధాల చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, నరాల రత్నాకర్, డిసిసి డెలిగేట్ అంత రెడ్డి, విజయపాల్ రెడ్డి, పుప్పాల రవి, అంత రెడ్డి దేవేందర్‌రెడ్డి పాల్గొని సన్న బియ్యం పేదలకు పంపిణీ చేశారు.

సన్నబియ్యం పంపిణీలో పాల్గొన్న చైర్మన్లు

రాష్ట్ర ఉర్దూ అకాడెమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ అంతరెడ్డి రాజిరెడ్డి, నుడా చైర్మన్ కేశవేణు పలు రేషన్ దుకాణాలను సందర్శించి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్కి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి నగర కాంగ్రెస్ పార్టీ పక్షాన నగర ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రత్నాకర్, రామర్తి గోపి, రాజేష్, అరుణ్, రమేష్, మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మల్లారంలో ప్రారంభించారు. పేదలు సైతం సన్నబియ్యం తినాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకం ఎంతో ఉపయోగపడుతుందని అలాగే ఎటువంటి పంట నష్టం వచ్చిన ప్రభుత్వం రైతులకు అన్ని విధాల చూసుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు శేఖర్ గౌడ్, మల్లారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్ : బియ్యం పంపిణీ చేస్తున్న తాహెర్‌బిన్ హందాన్, కేశవేణు



ఏర్గట్లలో..

ముప్కాల్ : ముప్కాల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని రెంజర్ల, కొత్తపల్లి, వేంపల్లి, నాగంపేట్, వెంచిర్యాల, నల్లూర్ గ్రామాల్లో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. రెంజర్ల గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి, కొత్తపల్లి గ్రామంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చందా రవి తోటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు.

డిచ్‌పల్లి : సన్నబియ్యం పంపిణీ చేసే పథకం ప్రారంభించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ ఇందల్ వాయి మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్ అన్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వెంకట్ రావు పేర్కొన్నారు. మంగళవారం ఇందల్ వాయి మండలంలోని యెల్ల రెడ్డి పల్లి గ్రామంలో తహసిల్దార్ వెంకట్ రావు ముఖ్య అతిథిగా హాజరై నాయకులు, ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్ రెడ్డి సంతోష్ రెడ్డి, పోలసని శ్రీనివాస్,డిసిసి డెలిగేట్ టి సుధాకర్, ఆశిష్,కర్స మోహన్, బీరేడ్డి సంతోష్ రెడ్డి, డాక్టర్ జాహుర్, డాక్టర్ షాదుల్ల, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి లచ్చుమోల్ల దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉగాది నుంచి సన్న బియ్యం అందిస్తుందని, పేదలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని ఓ రేషన్ షాప్ వద్ద మంగళవారం సన్నబియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి గుల్లే రాజేశ్వర్, నాయకులు సున్నపు అంజయ్య, రేండ్ల రమేష్, మునీరోద్దీన్, రోక్కెడ సంజీవ్, దిబ్బల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : ఆర్మూర్ పట్టణంలోని శాస్త్రినగర్ 16వ వార్డులో, హౌసింగ్‌బోర్డ్‌లోని 3వ వార్డు మామిడిపల్లిలోని యోగేశ్వర కాలనీలోని 25వ వార్డు, 8వ వార్డు, టీచర్స్ కాలనీలోని 10వ వార్డు, పెర్కిట్‌లోని 4వ వార్డులో రేషన్ దుకాణాలలో సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ రేషన్‌షాపుల ద్వారా 3.10 కోట్ల మందికి లబ్ది చేకూరుస్తూ భారతదేశంలోనే మొట్టమొదటి ఉచిత రేషన్ బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్ వైస్ చైర్మన్ లింగ గౌడ్, మాజీ కౌన్సిలర్లు రవి గౌడ్ ఆకుల రాము ఫయాజ్, అజ్జు భాయ్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విజయ్ డీసీసీబీ డైరెక్టర్ వాసు సిద్దలగుట్ట డైరెక్టర్ జిమ్మీ రవి, భూపేందర్, రవీందర్ రెడ్డి, నటరాజ్ కొక్కెర భూమన్నలు పాల్గొన్నారు.

ఖానాపూర్ గ్రామంలో

మండలంలోని ఖానాపూర్ గ్రామంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సింగిరెడ్డి మోహన్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుంకారి రవి, నరసయ్య, వీడీసీ పెద్దమనుషులు, రాజన్న, రేషన్ డీలర్ బొర్రన్న తదితరులు పాల్గొన్నారు.

మెండోరా : మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి లబ్దిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేసి ప్రారంభించారు. ధనవంతులు తినే సన్నబియ్యం ఇకపై పేదలు కూడా తినే రోజులు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టి అమలు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో మెండోర గ్రామ అధ్యక్షుడు గుండోజీ.రవి , పార్టీ నేతలు, లబ్దిదారులు పాల్గొన్నారు.



ముప్కాల్ : కొత్తపల్లిలో..

మాక్లూర్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేషన్ లబ్దిదారులకు సన్న బియ్యం మంగళవారం అందజేశారు. చెప్పిన మాట ప్రకారం సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటేశ్వర రావు, మాజీ సర్పంచ్ రాజేందర్, ముస్లిం నాయకులు అలిమ్, సలీం, నాయకులు నహీం, స్వామి, గంగాధర్ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : పేదలకు బియ్యం ఇచ్చేందుకు 1957 లోనే రేషన్ కార్డు దుకాణాలను ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, నాయకులు నూకల బుచ్చి మల్లయ్య, వేముల గంగారెడ్డి, నిమ్మ రాజేంద్రప్రసాద్, సింగిరెడ్డి శేఖర్, గణేష్, సాయికుమార్ గుప్తా, కిషన్ కేత్ జిల్లా ఉపాధ్యక్షులు పడగల ప్రవీణ్, రేవతి గంగాధర్, ఎడ్ల శ్రీకాంత్, మహేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ : కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్న బియ్యం పథకాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఇవ్వాలని నిర్ణయించింది. ముదక్‌పల్లి గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల ప్రభుత్వమని పేర్కొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని తొర్లికొండలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బ్రాహ్మణపల్లి సింగిల్ విండో చైర్మన్ కాటిపల్లి నర్సారెడ్డి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనుక రవి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఉత్కం శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు తాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి కనక రాకేష్, నల్ల గంగారెడ్డి, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగా మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రారంభించారు. కార్యక్రమంలో అర్గుల్ సింగిల్ విండో చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్, మాజీ ఎంపిటిసి నర్సారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ పాల్గొన్నారు.

బాల్కొండ : మండల పరిధిలోని కిసాన్ నగర్‌లో చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదలు సైతం సన్న బియ్యాన్ని తినాలనే ఉద్దేశంతో సీఎం ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు.



ఆర్మూర్ : ఖానాపూర్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీ



మెండోరాలో..



నిజామాబాద్ రూరల్ : బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజా పాలన కాదు.. నియంత పాలన

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ధ్వజం



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాలను అమ్మకానికి పెట్టాడాని నిరసిస్తూ బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, పాయల్ శంకర్ హెచ్‌సీయు పరిశీలనకు వెళ్తుండగా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్యనారాయణ మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాల అమ్మకాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. యూనివర్సిటీ భూములు అమ్మొద్దని రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధ హస్తలలో పెట్టొద్దని విద్యార్థులు, ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాపాలన కాదని, నియంత పాలన అని ధ్వజమెత్తారు.

ధ్యానయోగుల ర్యాలీ

నవతెలంగాణ-ఆర్మూర్

పిఎస్ఎస్ఎమ్ జిల్లా నవనాథపురం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గంలోని మదనపల్లి గ్రామ ధ్యానయోగుల ఆధ్వర్యంలో 41 రోజులు, 41 గహాలు, 41 మాస్టర్లు, ఇంటింటికి ధ్యానం గడపగడపకు కార్యక్రమం విజయోత్సవ సంబరాలు 1200 మంది ధ్యానయోగుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమానికి నందిపేట్, కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక బాలయోగి శ్రీరాములు మహారాజు విచ్చేసి మాట్లాడారు. తల్లిదండ్రులను పూజిస్తూ, గురువులను గౌరవిస్తూ, మూగ జీవాలను ప్రేమిస్తూ అందరూ ధ్యానం చేసి జ్ఞానం పొందాలన్నారు. పిరమిడ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు, జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కష్టారెడ్డిలు మాట్లాడుతూ.. జిల్లాలో ధ్యాన బంధువులందరూ గొప్పగా సేవలు చేస్తున్నారని, ప్రతి గ్రామంలో ధ్యాన శాఖాహార పిరమిడ్ జగత్తు నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఎంతో ప్రచారం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మదనపల్లి ఎంపీటీసీ సభ్యులు గోపూరు ఓడ్డెన్న యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పిఎస్-ఎస్ఎమ్ జిల్లా బాధ్యులు, బొడ్డు దయానంద్, లక్ష్మారెడ్డి, సుఖాల లక్ష్మణ్, పిరమిడ్ మాస్టర్లు దొడ్ల శ్రీనివాస్, ఉమ్మడి గంగాధర్, గొల్ల లచ్చన్న కాశి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం తునికాకుతో మోసం

- నిలువు దోపిడీకి గురవుతున్న బీడీ కార్మికులు
- చోద్యం చూస్తున్న కార్మిక శాఖ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల పరిధిలో గల శివాజీ బీడీ ఫ్యాక్టరీలో బీడీలు చుట్టే కార్మికులకు నాణ్యమైన తునికాకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శివాజీ మేనేజర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కమీషన్ దారులు మాట్లాడుతూ బీడీ చుట్టే కార్మికులకు గత కొన్ని నెలలుగా నాసిరకం తునికాకు ఇవ్వడం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెయ్యి బీడీలకు ఇస్తున్న ఆకు కేవలం 500 మాత్రమే బీడీలకు సరిపడా ఆకు వస్తుందని మిగతా 500 ఆకును కార్మికులు కొనుగోలు చేసి యాజమాన్యానికి నింపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక చట్టాలు అనేకంగా ఉన్నా కార్మిక శాఖ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇకనైనా కార్మికశాఖ మేల్కొని కార్మికుల పక్షాన నిలబడి వారి న్యాయమైన డిమాండ్ల కొరకు కృషి చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల కార్మికులు నెలకు సుమారు రూ.2వేలు ఆర్థికంగా నష్టపోతున్నారని వివరించారు. యాజమాన్యం మొండి వైఖరి విడనాడి 1000 బీడీలకు సరిపడా మంచి నాణ్యమైన తునికకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను సమీకరించి ఫ్యాక్టరీని స్తంభింపజేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో (టియుసిఐ) జిల్లా నాయకులు కిషన్, మురళి, గణేష్, శ్రీధర్, రఘు, గోవర్ధన్, సాయిలు, నారాయణ, సాయినాథ్, సురేష్, నర్సయ్య తదితరులు ఉన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్మికులు, నాయకులు

నేడు జాతర ఉత్సవాల్లో కుస్తీ పోటీలు

- ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దురిశెట్టి అశోక్

నవతెలంగాణ - లింగంపేట్

లింగంపేట్ సమీపంలోని పెద్ద వాగు దగ్గర గల ఆదిపరాశక్తి మత్తడి పోచమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దురిశెట్టి అశోక్ తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. మొదటి రోజు ఉగాది పండుగ రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించడం జరిగిందన్నారు. సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, మంగళవారం రాత్రి అమ్మవారి ఊరేగింపు, బుధవారం తెల్లవారుజామున రథోత్సవం ఉంటుందన్నారు. బుధవారం కుస్తీ పోటీలను ఏర్పాటు చేస్తున్నామని, టెంకాయ కుస్తీ నుండి మొదలుకొని వెండి కడియాల వరకు విజేతలకు బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే దూర ప్రాంతాలతో పాటు ఇతర జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తులు జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి వద్ద మొక్కులు తీర్చుకుంటున్నారు. మల్లయోధులు పాల్గొని కుస్తీ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అందుబాటులో ఉన్నారన్నారు.

సెలవు దినాల్లో పనులు

- కామారెడ్డి ఉపాధి కల్పన అధికారి తీరుపై అనేక అనుమానాలు
- మ్యాన్ పవర్ ఏజెన్సీల నియామకం సాఫీగా సాగేనా ?
- అర్హతలున్నా ఏజెన్సీలను అధికారులు గుర్తిస్తారా ?
- సెలవు రోజు టెండర్ వేసిన ఏజెన్సీల నిర్వాహకులను జిల్లా కార్యాలయానికి పిలవడం వెనుక మతలబేమిటీ..?

నవతెలంగాణ - కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో వివిధ రకాల ఉద్యోగుల నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం వివిధ మ్యాన్ పవర్ ఏజెన్సీల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఇందులో వివిధ మ్యాన్ పవర్ ఏజెన్సీల నిర్వాహకులు టెండర్ వేసుకునేందుకు మార్చి 25 వరకే గడువు ముగిసింది. అప్పటి వరకే చాలా జిల్లాల నుండి మ్యాన్ పవర్ ఏజెన్సీలు తమ దరఖాస్తులను జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో అందజేశారు. ఈ టెండర్ తుదిగడువు మార్చి 25న వివిధ మ్యాన్ పవర్ ఏజెన్సీలు నుండి టెండర్ వేసేందుకు వచ్చిన అభ్యర్థుల టెండర్లను చెక్ లిస్ట్ ప్రకారం తీసుకోవాల్సి ఉంది. ఈ చెక్ లిస్టులో ఉపాధి కల్పన అధికారితో పాటు ఈ చెక్ లిస్ట్ చూసేందుకు వేసిన వివిధ జిల్లా అధికారుల కమిటీ తనిఖీ చేయవలసింది. ఈ చెక్ లిస్టులో పిఎఫ్, జిఎస్టి, ఈఎస్ఐ, లేబర్ లైసెన్స్, ఈ ఎండి అమౌంట్ తదితర అంశాలతో కూడిన వివరాలను ఆ రోజే మ్యాన్ పవర్ ఏజెన్సీలు తమకు సంబంధించిన లిస్టులను పూర్తిగా అందించవలసి ఉంటుంది.



సెలవు దినాల్లో ఉపాధి కల్పన అధికారి పనిచేయడం ఎవరి లబ్దికోసం ?

హనుమకొండ జిల్లాలో ఫుల్ టైం అధికారిగా పనిచేస్తున్న కామారెడ్డి జిల్లా ఉపాధి కల్పన అధికారి మల్లయ్య.. కామారెడ్డికి అప్పుడప్పుడు చుట్టం చూపుగా వస్తువు వెళ్లేవారు. ఈ మ్యాన్ పవర్ ఏజెన్సీల టెండర్లు ఎప్పుడైతే మొదలయ్యాయో అప్పటినుండి కామారెడ్డికి ప్రభుత్వ కార్యాలయాలు పని దినాలలో, సెలవు రోజు అయిన అతనికి కావలసిన పనులను చక్కబెట్టకోవడానికి వస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మంగళవారం రోజు సెలవు రోజు కావడం ఆ సెలవు రోజు సైతం మల్లయ్య కామారెడ్డి ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహించడంతో అనుమానాలు నిజమేనని రుజువ వుతున్నాయి. సెలవు రోజు అధికారులు ఉండరనే విష యాలు తెలిసిన ఈ మ్యాన్ పవర్ ఏజెన్సీల నిర్వాహకులు తమ స్టాంపులు, వివిధ రకాల పేపర్లతో జిల్లా కార్యాల యానికి రావడంతో అనుమానాలకు బలం చేకూరినట్లు అయింది. టెండర్ గడువు ముగిసిన అనంతరం ఏజెన్సీల కోసం టెండర్లు వేసిన నిర్వాహకులతో ఎలాంటి సత్సంబంధాలు, ఇలాంటి సమాచారాలను సంబంధిత అధికారులు కలిగి ఉండకూడదు.

టెండర్ల ప్రక్రియ సజావుగా సాగేనా ?

గతంలో మ్యాన్ పవర్ టెండర్ల కోసం ప్రభుత్వం ప్రకటన ఇస్తే కామారెడ్డి జిల్లా చుట్టుపక్కల జిల్లాల నుండి మాత్రమే ఈ మ్యాన్ పవర్ టెండర్లలో పాల్గొనేందుకు ఏజెన్సీల నిర్వాహకులు పోటీపడేవారు. కామారెడ్డి ఉపాధి కల్పనా అధికారిగా మల్లయ్య హనుమకొండ నుండి కామారెడ్డి కి రావడంతో హనుమకొండ చుట్టుపక్కల జిల్లాల నుండి సైతం ఏజెన్సీలను దక్కించుకునేందుకు అక్కడే నుండి టెండర్లు దాఖలవ్వడం పలు అనుమానాలకు తావిస్తోందని పలువురు టెండర్ వేసిన నిర్వాహకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించని ఏజెన్సీలకు ఈసారి చోటు దక్కేనా ?

కొన్ని ఏజెన్సీలు ఒక టెండర్ దక్కించుకున్న తర్వాత కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించకుండా, గడువు పూర్తయి తిరిగి టెండర్లు వేసే సమయంలో తమ పేరు తోపాటు ఇతర బినామీ పేర్లతో టెండర్లు వేస్తూ అధికారులను మంచిగా చేసుకొని ఏజెన్సీలను దక్కించుకో వడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అధికారులు ఇప్పటికైనా కార్మికులకు న్యాయం చేసే ఏజెన్సీలకు టెండర్లు ఇవ్వాలని పలువురు నిరుద్యోగులు కోరుకుంటున్నారు. అధికారులు ఏజెన్సీలకు అమ్ముడుపోయి కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించని ఏజెన్సీలకు ఇవ్వవద్దని గతంలో పిఎఫ్, ఈఎస్ఐలో నష్టపోయిన నిరుద్యోగులు అధికారులను కోరుతున్నారు.

విలేకరులను చూసి కార్యాలయాన్ని మూసి వెళ్లిన ఉపాధి కల్పనాధికారి

సెలవు రోజు జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయం తెరిచి ఉండడంతో అటువైపు వెళ్లిన విలేకరులు ఇదేమిటని ఉపాధి కల్పన అధికారి మల్లయ్యను వివరణ కోరగా పనిచేసుకోవడానికి వచ్చానని చెబుతూనే వెళ్లిపోతున్నానని కార్యాలయానికి తాళం వేసి వెళ్లిపోవడం గమనార్హం. అక్కడే ఉన్న టెండర్ వేసిన నిర్వాహకులు ఈ ఉపాధి కల్పనాధికారి వెళితే మరొకరు రారని ఇప్పటికే ఎంతోమంది మారుతున్నారని ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయాలని విలేకరులను కోరుతుండటం గమనార్హం.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పొడగింపు

- వినియోగించుకోవాలి : యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అఖిల్‌రావు

నవతెలంగాణ-తాడ్వాయి

నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం గడువును వినియోగించుకోవాలని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు అఖిల్ రావు అన్నారు. ఈనెల 5 వరకు ఉన్న గడువును 14 వరకు పొడిగించిందని ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్, వర్గాల కోసం మొదటిసారి చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఇదేనన్నారు. మీసేవ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని కోరారు.

నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయంలో మాజీ జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గుర్రాల సిద్ధయ్య, ప్రధాన కార్యదర్శి మంగలి యాదగిరి, డైరెక్టర్ వంశీగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, బాబురావు తదితరులున్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

నవతెలంగాణ-తాడ్వాయి



గుండెపోటుతో ఓ యువకుడు మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన పంబల్ల నరేష్ (25) అనే యువకుడు చాతిలో నొప్పి రావడంతో సోమవారం రాత్రి కామారెడ్డి పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి కుటుంబీకులు తరలించగా మార్గమధ్యలోనే మృతి చెందినట్టు గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి తల్లిదండ్రులు రాజమణి, గంగయ్య ఉన్నారు.

దొంగతనాలకు గురికాకుండా జాగ్రత్త పడండి

- దొంగతనాలపై పోలీసు శాఖ ప్రజలకు అవగాహన



దొంగతనంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-మద్నూర్

మండల ప్రజలు పోలీస్ శాఖ సూచనలు పాటించాలని, దొంగతనాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని పోలీసులు తెలిపారు. మంగళవారం దొంగతనాలపై పోలీస్ శాఖ ప్రత్యేకంగా ప్రజలకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో దొంగతనాల పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఇంటి ముందర ఎలాంటి వాహనాలు పెట్టుకున్నా పశువులు ఉన్న ఇతర వస్తువులు నిలువ చేసుకున్న అలాంటి వాటి పట్ల దొంగతనాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఫోన్ ద్వారా ఇతరులకు ఎలాంటి సమాచారం ఇవ్వకూడదని, గ్రామాల్లో గల్లీలలో అనుమానితులుగా కనిపిస్తే పోలీస్ శాఖకు వెంటనే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్టు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఏనుగు నరసింహారెడ్డి మంగళవారం తెలిపారు. అనారోగ్యాల కారణంగా ఆస్పత్రుల్లో చికిత్స పొంది ఇండ్లకు వచ్చిన బాధితులు ఆర్థిక ఇబ్బందులకు గురి కావద్దని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేయాలని ఆదేశించడంతో తాము బాధిత కుటుంబాలకు అందజేశామన్నారు. కార్యక్రమంలో నాగభూషణం, పోచయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిహెచ్ రాజీవ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన పలువురు

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్టు మాజీ సర్పంచ్ బండారి సంజీవులు మంగళవారం తెలిపారు. ఊరి హనుమాన్ ఆలయం నుంచి పోచమ్మ ఆలయం వరకు మంజూరైన రూ.5 లక్షలతో నిర్మాణం పనులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించినట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంబీర్ శ్యాం రావు, సిడిసి మాజీ చైర్మన్ మద్ది మహేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గైని శివాజీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి సింగిల్‌విండో ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ శేషు గారి భూమారెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటను దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఏ గ్రేడ్ ధాన్యం రూ.2,320, బి గ్రేడ్ రూ.2,300 విక్రయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శనిగరం సాయిరెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాబన్న, పాలకవర్గ సభ్యులు ప్రతాపరెడ్డి, కాశం సాయిలు, మైని రాకుమార్, పల్లె సాయిలు, ధనుర్ గంగాధర్, కూనేపల్లి రాజారెడ్డి, ముళ్ళపూడి వరలక్ష్మి, రైతులు నాగరాజు, గోపాల్‌రెడ్డి, సీఈవో జీవన్‌రెడ్డి, లక్ష్మణ్, సాయిలు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పచ్చనిపల్లెల్లో విస్తరిస్తున్న విష సంస్కృతి

- తాగిన మత్తులో కత్తులతో దాడికి యత్నం

నవతెలంగాణ-గాంధారి



పచ్చని పల్లెల్లో వరుసలతో పిలుచుకునే జనం మధ్య కొందరు రాజకీయ నాయకులు చిచ్చులు పెడుతున్నారా? అంటే అవుననే అనిపిస్తోంది. గతంలో హైదరాబాద్, నిజామాబాద్, నిర్మల్ పెద్దపెద్ద పట్టణాల్లో కత్తులతో దాడి చేసుకునే ఘటనలు పేపర్లలో, టీవీల్లో చూసేవాళ్ళం. కానీ కొందరు రాజకీయ నాయకుల పుణ్యమా అని పచ్చని పల్లెల్లో కూడా యువకులు మద్యం మత్తులో కొందరిపై దాడి చేస్తున్నారు.

దాడులకు రాజకీయ కక్షలే కారణమా లేక మరి ఏమైనా కారణాలు ఉన్నాయో తెలియడం లేదు. ఇటీవల గాంధారి మండలంలోని ఓ గ్రామంలో ఓ వ్యక్తి తాగిన మైకంలో రాజకీయ నాయకుడిపై దాడికి యత్నించాడు. స్థానికులు అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం ఇక్కడ చదువుకునే సామాన్య యువకులను దావతులు ఏర్పాటు చేస్తూ మందు తాగిపిస్తూ యువకులను బలి చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏవైనా కేసులు జరిగితే సామాన్యులే బలవుతున్నారు. దాంతో పోలీస్‌స్టేషన్‌లు, కోర్టులో చుట్టూ తిరుగుతున్నారు. కొందరు రాజకీయ నాయకులయితే పచ్చని పల్లెల్లోని కుటుంబాల్లో చిచ్చులు పెడుతూ పంచాయతీ నిర్వహిస్తూ భార్యాభర్తలు, అన్నదమ్ముల పంచాయతీలు పెడుతూ పబ్బం గడుపుతున్నారు. ఇలా రాజకీయ నాయకులు స్వార్థం కోసం సామాన్యులను బలి చేస్తున్నారన్న ఆరోణలు వెల్లువెత్తుతున్నాయి.

ఎస్సీలు రాజకీయంగా ఎదగాలి

- నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివాజీ

నవతెలంగాణ-గాంధారి

ఎస్సీలు రాజకీయంగా ఎదగాలని నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివాజీ అన్నారు. మండల కేంద్రానికి విచ్చేసిన కాంగ్రెస్ నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివాజీని ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల నాయకులు ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివాజీ మాట్లాడుతూ.. ఎస్సీలు రాజకీయంగా, విద్యాపరంగా ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే మన జాతి బాగుపడుతుందని తెలిపారు. సమాజంలో గుర్తింపు ఉంటుందని వివరించారు. జాతి మనుగడ ఉండాలంటే సమాజంలో గౌరవ మర్యాదలు దక్కాలంటే విద్య, రాజకీయంగా ఎదిగినప్పుడే గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు గుర్రం సంతోష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మని బాలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గైని సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గడ శంకర్, కాంగ్రెస్ నాయకులు వినయ్, భూమేష్, భాస్కర్, జువ్వాడి మోహన్, సంగం బాలయ్య, మండలంలోని ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్సీ సెల్ అధ్యక్షులను సన్మానించిన పలువురు

7న చలో గిరిజన భవన్ ముట్టడి

- జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ పిలుపు

నవతెలంగాణ-గాంధారి

7న చలో గిరిజన భవన్ హైదరాబాద్‌కు పిలుపునిచ్చినట్టు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019 నుంచి బకాయి పడ్డ కోట్ల రూపాయలు లబ్ధిదారులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 7న గిరిజన సంక్షేమ భవన్ ముట్టడిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎంపికైనటువంటి లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. యువతీ యువకుల నుంచి వేలాది దరఖాస్తులు సేకరించి మండల కేంద్రంలో 65 మందిని ఎంపిక చేసినట్టు వివరించారు. చెక్కులు రెడీ అయ్యాయని, డబ్బులు మీ అకౌంట్‌లో పడతాయని ఇప్పటివరకు అధికారులు చెప్తూ వచ్చారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి ఆ చెక్కులను రద్దు చేస్తూ కొత్తవారికి రుణాలు ఇస్తామని పాతవి ఏమీ చెల్లవని చెప్పడంతో అర్హులైన వారు 7న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఇస్లావత్ శకున, మోతీరాం నాయక్, వసంతరావు, శంకర్‌నాయక్, జీవన్, ఎల్.శీను, రూప్లా నాయక్, రాములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్

తీరిన నీటి ఎద్దడి

- నీటి ఎద్దడి వార్తకు స్పందించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జుక్కల్

ఇటీవలే పెద్దగుల్లా గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి ఉందని నవతెలంగాణ పత్రికలో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు స్పందించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జుక్కల్ మండలంలోని పెద్దగుల్ల గ్రామంలో బోరుబావి ఎస్‌డిఎఫ్ నిధుల నుంచి మంజూరు చేయగా బోరుబావిని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నయిమ్ పర్యవేక్షణలో పడంపల్లి రాజు పటేల్ వేయించారు. నీటి సమస్య ఉన్నందుకు గత 15 రోజులుగా గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. అందుకే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి స్థానిక ఎమ్మెల్యేను కలిసి సమస్యను విన్నవించారు. ఎమ్మెల్యే నిధులను మంజూరు చేయించడంలో సఫలమయ్యారు. బోరుబావి 6 వందల ఫీట్లు బోరు లోతు తవ్వడంతో భారీగా నీరు ఒక్కసారిగాపైకి వెదజల్లడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ బోరు బావి తవ్వకం పనులలో గుల్ల నాయకులు, మాజీ ఉపసర్పంచ్ గణేష్ పటేల్, హైదర్, సంగ్రామం పటేల్, విఠల్ మరాజ్, బాలాజీ పటేల్, శివ పటేల్, కమలాకర్, శంకర్ కమలే, రాజు కామెల్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని రాజరాజేశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్నారు. కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేములవాడలో రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆమె దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో పాటు రైతులు పాడిపంటలు బాగా పండాలని పూజలు చేసినట్టు తెలిపారు.



వేములవాడలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రభుత్వ విప్‌ను కలిసిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసును హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జిరెడ్డి మహేందర్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానాన్ని సందర్శించాలని కోరారు.

కోమలంచలో కుస్తీ పోటీలు



కుస్తీ పోటీలలో పాల్గొన్న మల్లయోధులు

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని కోమలంచ గ్రామంలో మంగళవారం ఘనంగా కుస్తీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ.. ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామ శివారులోని నల్ల పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. పోటీలలో తలపడేందుకు అంతరాష్ట్రం అయిన మహారాష్ట్ర, కర్ణాటక నుండి మల్లయోధులు తరలివచ్చారు. కుస్తీ పోటీలు కనబడుతుంటే చూపారులను ఆకట్టుకున్నాయి. చివరి కుస్తీ పోటీలో విజేతగా నిలిచిన మల్లయోద్దులను గ్రామ పెద్దలు అభినందించడమే కాకుండా నగదు బహుమతిని అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సిడిసి చైర్మన్ పట్లోళ్ల గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సాదుల సత్యనారాయణ, నాగభూషణం గౌడ్, అబ్దుల్ కాలేక్,పోతా గౌడ్, సిద్దు రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కురుమ సంతోష్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కుస్తీ పోటీలను విజయవంతం చేశారు.

ఉత్సవాలకు సిద్ధమైన వజ్జేపల్లి శ్రీరాజరాజేశ్వర ఆలయం

- ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసిన గ్రామస్తులు

నవతెలంగాణ-సదాశివనగర్



మండలంలోని వజ్జేపల్లి గ్రామ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ 10వ వార్షికోత్సవ మహోత్సవాలను వైభవంగా సిద్ధమైంది. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి 3 రోజుల పాటు శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాలు జరగనున్నాయి. బుధవారం అభిజిత్ లగ్న ముహూర్తమున వేదమూర్తుల మంత్రోచ్ఛరణల మధ్య పుణ్యావచనం, మంటపపూజ, హోమం కన్నుల పండువగా జరుగనుంది. స్వామి వారిని దర్శించుకునేందుకు మండలంలోని నలుమూలల నుంచి భక్తులు వజ్జేపల్లి చేరుకుంటున్నారు. గురువారం సహస్ర కుంభాభిషేకం, రుద్రాభిషేకం, మంగళహారతి పూజలు ఉంటాయని గ్రామ కమిటీ ప్రతినిధులు తెలిపారు. చివరి రోజు శుక్రవారం పూర్ణాహుతి, శ్రీ రాజరాజేశ్వర కల్యాణోత్సవం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లను ఆలయ ప్రతినిధులు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు గ్రామస్తులు వెల్లడించారు. వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో చలువ పందిళ్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద భక్తుల కోసం ఒగ్గుకథ కలదని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.

బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని పోల్కంపేట్ గ్రామంలోని బాల్య మిత్రుడు కుటుంబానికి చిన్ననాటి మిత్రులు మంగళవారం ఆర్థిక సాయాన్ని అందజేశారు. బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తాము ఉన్నామని కుటుంబానికి చిన్ననాటి మిత్రులు భరోసానిచ్చారు. మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి చెందిన కోల్పోతూ నవీన్ కుమార్ గత రెండు రోజుల క్రితం ఆకస్మికంగా మృతిచెందారు. నిరుపేద కుటుంబం కావడంతో ఇంటికి పెద్దదిక్కు మృతి చెందడంతో కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. చిన్ననాటి మిత్రులు పదో తరగతి చదువుకున్న మిత్రులందరికీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మంగళవారం చిన్ననాటి మిత్రుడు చనిపోవడంతో ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పదివేల రూపాయల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. అండగా ఉంటామని, అధైర్య పడవద్దని ఆదుకుంటామని భరోసానిచ్చారు. మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో దివిటి రమేష్, బందం సంతు, ఎస్.మోహన్‌గౌడ్, కాస నరేష్, చింతకుంట రాజు, మల్లికార్జున్, సుధాకరరెడ్డి, నాయకోటి చిన్నారావు, సిద్దు, గడ్డి లక్ష్మి, నవనీత, కవిత, ప్రత్యూష, రజిని, రజిత, లక్ష్మి, ప్రశాంతి, జ్యోతి, శైలజ చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టు అమానుషం



విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డి

హైదరాబాద్ బయలుదేరేందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థి సంఘాల నాయకులను రాత్రి మూడు గంటల సమయంలో ఇళ్లలకు వెళ్లి అరెస్టు చేయడం అమానుషమని సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్.దశరథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో కేంద్ర విశ్వవిద్యాలయం చెందిన 400 ఎకరాలు భూములను అమ్మకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని కోరుతూ నిరసన వ్యక్తం చేసినందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.అరుణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి.శివ ప్రసాద్ లను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విశ్వవిద్యాలయం భూములు అమ్మవద్దని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను, వాపక్ష నాయకులను అరెస్టు చేయడం ఈ ప్రభుత్వ యొక్క మరోసారి గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వము కాలేజీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ విశ్వవిద్యాలయ భూములను అమ్మకానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రాణాలైనా అర్పిస్తామని విశ్వవిద్యాలయ భూములను కాపాడుకుంటామని రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్తామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా ప్రజా సంఘాలు ముందుండి విద్యాసంఘాలకు అండగా ఉంటామని రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఉద్యమానికి కామారెడ్డి గడ్డ ముందుంటుందని ప్రముఖ న్యాయవాది, సిపిఐ సీనియర్ నాయకులు వి ఎల్ నరసింహారెడ్డి, కార్యదర్శి పి బాలరాజు, ఏఐకెఎస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు దేవయ్య కార్యదర్శి ఈశ్వర్, మల్లేష్, మహిళ సంఘ నాయకురాలు నాగమణి, అనిత, ఉషవ్వ, రేణుక, శ్యామల, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుబాస్ రాములు, ఎం మల్లేష్‌ల అరెస్టులను ప్రజాసంఘాల, ఏఐటీయూసీ కార్మిక సంఘాల, విద్యార్థుల నాయకులను అరెస్ట్ చేయడం సరైంది కాదన్నారు.